# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** **తేది.11-05-2017.**

## మరో 89 మంది ఈవ్‌టీజర్స్ ను అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.17.04.2017 నుండి ది.10-05-2017 వరకు ట్రెండ్ సెట్ ఎదురుగా, ముస్తాబాద్ ఆంధ్రజోతి ప్రెస్ రోడ్, చితూరు కాంప్లెక్స్, గన్నవరం సెంటర్, ఉయ్యూరు బస్టాండ్, పధ్మావతీ ఘాట్, పి.డబ్లు.టీ గ్రౌండ్, రైల్వే డి.ఆర్.యమ్ ఆఫీస్, రైల్వే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, దేవీ నగర్, కె.బి.యన్ కాలేజ్, గాంధీహిల్ డౌన్, క.ఎల్.రావు పార్క్, గాంధీ కాలేజ్, వై.యస్.ఆర్ కాలనీ, కంకిపాడు బస్టాప్, కృష్ణవేణిఘాట్, సత్యనారాయణపురం ఏరియా, సమీపాలలో మహిళలను ఈవ్‌టీజ్ చేస్తున్న 89 మంది ఈవ్‌టీజర్లను పట్టుకోవడం జరిగింది.

**వీరిలో:-**

- ✯ మైనర్‌లు-12 కాగా మిగిలిన వారు మేజర్లు. వీరిలో
- ✯ విధ్యార్థులు-26 మంది,
- ✯ ప్రైవేటు ఉద్యోగులు- 9 మంది,
- ✯ ప్రభుత్వ ఉద్యోగులు- 1 మంది,
- ✯ రోజువారి కూలిపనులు చేసుకునేవారు 38 మంది,
- ✯ వ్యాపారం చేయువారు -3 గురు ఉన్నారు.

**జోన్‌ల వారిగా :-**

- ✯ సెంట్రల్ జోన్ -06
- ✯ ఈస్ట్ జోన్ -16
- ✯ సౌత్ జోన్ -28
- ✯ నార్త్ జోన్ -23
- ✯ పశ్చిమ జోన్ -16

ఇప్పటివరకు అదుపులోనికి తీసుకున్న ఈవ్‌టీజర్లకు వాసవ్య మహిళా మండలి సభ్యులతో స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

పత్రికాముఖంగా తెలియపరిచేది ఏమనగా సెక్సువల్ హెరాస్మెంట్ ఇన్ వర్కింగ్ ప్లేస్ యాక్ట్ 2013 ప్రకారం, ప్రతి కాలేజీ, ఇన్స్టిట్యూట్, హోటల్, రెస్టారెంట్లు మరియు ఏ ఇతర సంస్థలో నైన 10 అంతకంటే ఎక్కువ మహిళలు పని చేసే చోట తప్పనిసరగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలి. అదే క్రమంలో విజయవాడ నగరంలోని అన్ని ఇన్స్టిట్యూట్‌లు, కళాశాలలు మరియు పాఠశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేసుకోవల్సిందిగా అవగాహక కల్పించడం జరిగింది.

--- xx ---